"బ్రతుకు బుగ్గి చేసిన సారా"
కథల పోటీలో ఈ వారం
ఎన్నికయిన కథ

# సారాకు బలైన హరిశ్చంద్రుడు

-తిప్పావఝుల సుబ్రహ్మణ్యం



**ఆంధ్ర పౌరాణిక నాటక రంగం ప్రపంచంలో ప్రసిద్ధి. రాగయుక్తంగా పద్యాలను పాడడం, ఆ పాత్రకు తగ్గ అభినయం.** అందులో ప్రసిద్ధి చెందిన వారి పద్యాలను, పాటలను పాడుతూ, వారిని అనుకరించడం మనం చూస్తూనే ఉంటాం.

పన్నెండేళ్ళ ప్రాయంలో మా ఊర్లో "సత్య హరిశ్చంద్ర" నాటకానికి వెళ్ళాను. ప్రదర్శన అనంతరం అందరు హరిశ్చంద్ర పాత్రధారిని అభినందించసాగారు. మా అన్న తిప్పావఝుల వెంకట్రామయ్యగారితో పాటు నేను కూడా వారి వద్దకు వెళ్ళాను. వారి పేరు సుబ్బారావు. ఆంధ్రదేశంలో ప్రఖ్యాతిగాంచిన కళాకారుడని తెల్సింది. నాకు తెలీకుండానే వారి అభిమానిన య్యాను.

మా ఊరు దగదర్తి కళాపోషణకు పేరు. చాలా మంది నాటకరంగం అంటే చెవికోసు కుంటారు. నాకు ఇరవై సంవత్సరాలప్పుడు అదే నాటకాన్ని మాఊర్లో మళ్ళీ ప్రదర్శించారు. ప్రదర్శనకు హాజరయిన జనాన్ని గూర్చి చెప్పనక్కరలేదు. సాయంకాలం రీహార్సల్ టైంలో సుబ్బారావు గారితో వారి అభిమాని అని పరిచయం చేసికొని ఆటోగ్రాఫు తీసుకున్నాను. ఆంధ్ర పౌరాణిక నాటక పరిషత్తు వారిచే బంగారు కిరీటం బహుకరించబడిన వారిచే ఆటోగ్రాఫ్ తీసికోవడం వరంగా భావించాను.

ఆ రోజు సుబ్బారావుగారు హరిశ్చంద్రునిగా మేకప్ చేసుకుని స్టేజీపైకి రాగానే ఈలలు, కేరింతలు, చప్పట్లు. నా ప్రక్కన ఎవరో అంటున్నారు. త్రాగకపోతే వీరు గొప్ప నటులు. ఇటీవల చాలా ప్రదర్శనలలో సారా త్రాగి స్పృహతప్పి స్టేజీపై పడిపోయాడని, కొన్ని చోట్ల ప్రేక్షకులు రాళ్ళతో కొట్టేరని విన్నాను. ఆ రోజు కూడా సారాయి త్రాగినట్లు అనుకొన్నారు గాని ఆ పాత్రకు మరెవరు సరి రారు అన్నట్లుగా అమోఘంగా నటించారు. వన్స్‌మోర్లతో ప్రదర్శన దద్దరిల్లింది.

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

★ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

★ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

నేను నాటకం పూర్తయిన పిమ్మట ఎలాగో సుబ్బారావుగారిని కల్సికొని ప్రేక్షకులు అతనిని గూర్చి చెడ్డగా అనుకొంటున్న విషయం అడిగాను. అందుకు వారు తడుముకోకుండా నిప్పులేనిదే పొగరాదుకదా! సారా త్రాగినప్పుడు తనకు తెలియకుండానే స్వరం ఎంతో ఇంపుగా ఉంటుందని, మొదటినుండి తనకు అలవాటుగా మారిందని నిర్మొహమాటంగా చెప్పడం నన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసింది. కాని అంత పెద్ద రంగస్థల ప్రముఖ నటుడు సారా మూలంగా ప్రతిష్ఠను కోల్పోతున్నాడని నా ఆవేదన.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. మన రాష్ట్రంలో కాదుకదా పలు రాష్ట్రాలలో సుబ్బారావు ప్రదర్శనలను ఇస్తున్నాడని తెల్సింది. అప్పుడప్పుడూ దిన పత్రికలలో సుబ్బారావు గారి ఆరోగ్యం క్షీణిస్తున్నదని మరలా కోలుకొంటున్నారని వ్రాయడం చూస్తున్నాను. వారి అభిమాని గదా? ఈ మధ్య వారి సహచర నటుడు కన్పించి సుబ్బారావు చాలా చిక్కిపాడని, అయినా వారి నటనాకౌశల్యం లేశమైనా తగ్గలేదని చెప్పాడు.

ఆ రోజు నెల్లూరు టౌన్ హాలులో సుబ్బారావు గారి సత్య హరిశ్చంద్ర నాటకం అని తెలిసి, నేను నా మిత్రులతో కల్సి కేవలం సుబ్బారావు గారి అభినయాన్ని చూడ్డానికి బయలుదేరాం. వీలైతే సుబ్బారావును కలిసి కొని, ఒక టీచరుగా, వారి అభిమానిగా సారా మానమని సలహా యివ్వడం నా ధర్మమని అనుకొన్నాను.

నాటకం మొదలయింది. కాటికాపరి సీను మొదలు ఆ సీనుకు సుబ్బారావు పెట్టింది పేరు. వారి అభినయాన్ని తిలకించుటకు నాలాంటి అభిమానులు ఎందరో ఎదురుచూస్తున్నారు. ప్రేక్షకులలో సుబ్బారావు రాలేదు అని వార్త తెలిసినప్పటినుండి అలజడి. అడ్వాన్సు కూడా ఇచ్చాం. కారులో ఖచ్చితంగా వస్తారు. కొంచెం ఓపిక పట్టండి అని నిర్వాహకుల వేడికోలు. టిక్కెట్టు ధర వాపసు ఇమ్మని కొందరు, కేకలతో నానా రభస చేస్తున్నారు.

ఇంతలో సుబ్బారావు గారు సాయంత్రం ఆరోగ్యం సరిగా లేక హాస్పిటల్లో చేరినట్లు ఫోన్ వచ్చిందని, మన్నించమని నిర్వాహకులు అనౌన్స్ చేసారు. సుబ్బారావు మీద అభిమానంతో కాబోలు ప్రేక్షకులు శాంతించారు. కొందరు వెళ్ళిపోయారు. మరికొందరు కొత్త పాత్రధారిచే వేయబడిన నాటకాన్ని చూచారు. నాకు సుబ్బారావు గారిని కలవలేకపోయినందులకు వెలితిగా ఉంది.

తర్వాత రోజు ప్రముఖంగా సుప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ సుబ్బారావు గారు గుండెపోటుతో మరణించినట్లు అన్ని పత్రికలలో ప్రచురించారు. ప్రముఖుల సంతాప సందేశాలు ఇవ్వబడ్డాయి. ఉజ్వల ప్రఖ్యాత రంగస్థల నటుడు కూడా "సారా"కు బలవటం తప్పలేదని నా హృదయం మూలిగింది. మేము కూడా ఆ రోజు సంతాప సభ జరిపి, వారికి శ్రద్ధాంజలి ఘటించటమే కాదు. సభలోని వారందరిచే సారా ముట్టుకోమని ప్రమాణాలు చేయించాము.

సారావలన సామాన్యులే కాదు కళా రంగానికి చెందిన ప్రముఖ వ్యక్తులు కూడా బలి కావడం శోచనీయం అని నా ఆవేదన. ❀

ఇది ప్రత్యక్షంగా ఎవరినీ ఉద్దేశించి వ్రాసింది కాదు. - రచయిత

ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది.
- ఎడిటర్

గ్యాస్ ట్రబుల్
మలబద్ధకము
అజీర్ణము తో
బాధ పడుతున్నారా?
క్యాప్జైమ్
చూర్ణమ్ ను వాడండి


తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9
మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కు రోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133